W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

31-5-2025



## మెరుగైన వైద్యసేవలు అందిస్తాం

మణుగూరు, మహా: బూర్గంపాడు మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రంలో రూ, 2 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్వహించనున్న ఆరోగ్య కేంద్రానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భూమి పూజ చేసారు. ప్రస్తుతం ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు




## ఖమ్మంలో నకిలీ పత్తి విత్తనాల గుట్టు రట్టు

- రైతుల ప్రాణాలతో చెలగాటం ..
- ముఠాలకు కఠిన బుద్ధి
- ఏన్కూరు, రేపల్లెవాడ, మధిరలో ఆకస్మిక దాడులు
- 9 మంది అరెస్ట్ .. టన్నుల విత్తనాలు స్వాధీనం
- విత్తన కంపెనీల ముసుగులో మోసగాళ్లు
- రైతులూ అప్రమత్తంగా ఉండండి




## లొంగిపోయిన 17 మంది మావోయిస్టు దళసభ్యులు

భద్రాద్రి కొత్తగూడెం, మే 30 (మహా): భద్రాద్రి కొత్తగూడెంజిల్లా పోలీసులు మరియు 81 మరియు 141 సి ఆర్ పిఎఫ్ బెటాలియన్ అధికారులు , ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న "ఆపరేషన్ చేయూత' కార్యక్రమం ద్వారా లొంగిపోయిన సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంమరియు పోలీసు శాఖ కల్పిస్తున్న సదుపాయల గురించి తెలుసుకుని, నక్సలిజాన్ని విడనాడి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న (17) మంది నిషేదిత మావోయిస్టుపార్టీ సభ్యులు ఎసిఎం-02, పార్టీ మెంబర్లు 04, మిలీషియా మెంబర్లు -11 మొత్తం 17 మంది, శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సమక్షంలో లొంగిపోయి జీవన స్రవంతిలో కలవడంజరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వెల్లడించారు.








## పులిగుండాల ఎకో టూరిజం

# అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- అడవిని నరకటం దేశద్రోహం కంటే ఎక్కువ పర్యాటక ప్రాంతాలకు విస్తృత ప్రచారం కల్పించాలి
- కనకగిరి అర్బన్ ఫారెస్ట్ పులిగుండాల ఎకో టూరిజం అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల



ఖమ్మం, మహా:

అడవిని నరకటం దేశద్రోహం కంటే ఎక్కువ అని, ఆలాంటి వారిని ఉపేక్షించేది లేదని, అడవిని నరికితే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.శనివారం మంత్రి, ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం కనకగిరి అర్బన్ ఫారెస్ట్ పులి గుండాల ప్రాజెక్టు వద్ద ఏకో టూరిజం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి పరిశీలించారు. పర్యాటకుల రవాణా కోసం నూతనంగా ఏర్పాటు చేసిన వన విహారి బస్సు ను మంత్రి ఈ సందర్భంగా ప్రారంభించారు. అనంతరం ఫోటో ఎగ్జిబిషన్ తో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, పులి గుండాల ప్రాజెక్టు చరిత్ర, పర్యాటక అభివృద్ధి పనుల పురోగతి ని మంత్రికి వివరించారు.

FOLLOW: @ANNTELUGU
31-5-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ప్రైవేట్ బడులు వద్దు.. సర్కార్ బడులు ముద్దు

## విద్యార్థులకు మెరుగైనా విద్యను అందిస్తాం.. జీళ్ళచెరువులో చిన్న స్కూల్ ఆధ్వర్యంలో బడిబాట



**కూసుమంచి, మే 30, మహా:** అర్హత కల్గిన ఉపాధ్యాయులు.. నాణ్యమైన విద్యాబోధన.. క్రమశిక్షణ.. క్రీడా స్ఫూర్తి.. అన్ని సౌకర్యాలు కల్గిన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులందరు చేరాలని జీళ్ళచెరువు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరిలాల్ తెలిపారు. అర్హత లేని ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని, మీ భవిష్యత్ ను మార్చే శక్తిని నేర్పించే బాధ్యత మాదేనని హామి ఇచ్చారు. ఉన్నత విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులతో విద్యాబోధన కల్గి ఉందని, మంచి ఫలితాలు వస్తున్నాయని జీళ్ళచెరువు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. శుక్రవారం జీళ్ళచెరువు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులతో కలిసి కొత్త బజార్, రామాలయం బజార్, యాదవుల బజార్, బొడ్రాయి బజార్ లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లలను పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులతో పాటు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, దుస్తులను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో అనేక రకాలుగా ప్రయోజనాలు ఉన్నాయని, నాణ్యమైన ఉచిత విద్యాబోధన ఉంటుందన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆలోచించాలని ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కోరారు. పూర్వ విద్యార్థి పెంద్ర అంజయ్య మాట్లాడుతూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని, విద్యార్థుల బాధ్యతను తీసుకుంటామని హామి నిచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ.విజయలక్ష్మి, జె.సేన్యా, కె.నాగశిరోమణి, స్వప్నశీల తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన భూక్యా సురేష్ నాయక్

**కూసుమంచి, మే30, మహా:** పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండలం,సోనియా నగర్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు వడిత్యా. హోము నాయక్ బుజ్జి కుమారుడు అనిల్ కుమార్ స్రవంతి వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా సురేష్ నాయక్ హాజరై నవదంపతులను ఆశీర్వాదించారు. కూసుమంచి లోని వారి స్వగృహం సోనియా నగర్ నందు పాల్గొని నూతన వధూవరులను నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పాలేరు నియోజకవర్గ యువజన నాయకులు బెల్లంకొండ.కిరణ్ కూసుమంచి మండల నాయకులు వడిత్యా.సామా, వడిత్య.శ్రీను(ట్యాంక్), షేక్.మీరా భాయి,వెంకట్రాం, సేవ్యా, నాగిరెడ్డి.రంగా రెడ్డి, కొక్కిరేణి.రవి పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు



**ఖమ్మం, మహా:** జూన్ 2న జరుగనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించేలా ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జూన్ 2న నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లను పరిశీలించారు. వాతావరణ పరిస్థితులను బట్టి తగిన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు వేదికను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని, ఆకర్షణీయంగా ఉండాలని తెలిపారు. వేడుకలకు సౌండ్ సిస్టం ఏర్పాటు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండాలని, విఐపి, ప్రజలకు, విద్యార్థులకు గ్యాలరీలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని, ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా ఆహ్వానం అందాలని అన్నారు.

## రోడ్డు వెడల్పులు మార్కింగ్ ఇచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారులు



**ఖమ్మం, మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధి లోని చెరువు బజార్ రోడ్డును 60 అడుగుల వెడల్పుతో విస్తరించేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. నగరంలోని వాహనాల రద్దీ రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, నగరపాలక సంస్థ నగరంలో ట్రాఫిక్ సమస్యలను తక్కువ చేసే దిశగా ఈ నిర్ణయాన్ని తీసుకుంది. ఈ మేరకు టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు శుక్రవారం చెరువు బజార్ రోడ్డులో విస్తరణ పనులకు సంబంధించి మార్కింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ రోడ్ విస్తరణ పనుల ద్వారా వాహనదారులకు రాకపోకలు మరింత సులభతరం కానుండగా, ట్రాఫిక్ సమస్యలు భారీగా తగ్గే అవకాశం ఉంది. నగర అభివృద్ధి దిశగా తీసుకుంటున్న ఈ చర్యలతో ఖమ్మం ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం

### ఏఓ రామడుగు వాణి, ఎస్ఐ నాగరాజు



**కూసుమంచి, మే28, మహా :** రైతులను నష్టపెట్టే నకిలీ విత్తనాలను దుకాణాలలో విక్రయిస్తే కఠినచర్యలు తీసుకుం టామని కూసుమంచి అగ్రికల్చర్ అధికారి రామడుగు వాణి, ఎస్ఐ నాగరాజు హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని కూసుమంచి గ్రామంలో పలు విత్తన దుకాణాలను టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీ చేశారు. మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, కూసుమంచి మండల సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్లు విత్తన చట్టానికి లోబడి వ్యాపారం చేయాలని, నిషేధిత విత్తనాలను విక్రయించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. బిల్లుపై తప్పనిసరిగా రైతు సంతకం తీసుకోవాలని సూచించారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన బిల్లును మరియు ఆ ప్యాకెట్లను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని తెలియజేశారు. గ్రామాలలో ఎక్కడైనా బిటి 3 విత్తనాలను సరఫరా చేస్తున్నట్లుగాని విక్రయించినట్టుగానే సమాచారం అందితే వెంటనే వ్యవసాయ శాఖ లేదా పోలీసువారికి సమాచారం అందించాలని కోరారు.

## సీఎంఆర్ఎఫ్ఎల్వోసీ పత్రం మంజూరు



**ఖమ్మం, మహా:** పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని గాంధీ నగర్ కు చెందిన కొలకాని పరిమళ అత్యవసర వైద్య చికిత్స కు ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) ద్వారా రూ. 75 వేలకు ఎల్ వోసీ పత్రం మంజూరైంది. ఇటీవల బాధితురాలు ఎంపీ ని కలిసి మోకీళ్ళ నొప్పితో చాలా ఇబ్బంది పడుతున్నానని, ఆపరేషన్ కోసం ఆర్థిక సహాయం అందించాలని వేడుకుంది. వెంటనే స్పందించిన ఎంపీ రఘురాం రెడ్డి.. ప్రత్యేక శ్రద్ధ చూపి హైదరాబాద్ లోని నిమ్స్ లో మోకాలి శస్త్ర చికిత్స కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 75,000లను మంజూరు చేయించారు. ఈ మేరకు శుక్రవారం ఎల్ వోసీ మంజూరు పత్రాన్ని హైదరాబాద్ లోని తన నివాసంలో బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు.. ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## డ్రగ్స్ వాడటం చట్టరీత్యా నేరం



**ఎర్రుపాలెం , మహా:** యువత చదువుని నిర్లక్ష్యం చేస్తూ డ్రగ్స్ కు ఆకర్షితులై వారి జీవితాలను నాశనం చేసుకుంటూ భావి భవిష్యత్తును కోల్పోతున్నారని గంజాయి మాదకద్రవ్యాలు వాడటం తయారు చేయటం కొనటం అమ్మటం చట్టరీత్యా నేరమని జరిమానాలతో పాటు జైలు జీవితం అనుభవించాల్సి వస్తుందని మధిర సీనియర్ సివిల్ జడ్జి అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ఎన్ ప్రశాంతి సూచించారు. చెడు వ్యసనాలు వద్దు – పోరాటాలే ముద్దు అంటూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఈనెల 30వ తారీకు నుండి జూన్ 10 వరకు నిర్వహించే యువ చైతన్య సైకిల్ యాత్ర ప్రారంభోపన్యాసం ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం వాసిరెడ్డి ఫంక్షన్ హాలు నందు శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. సైకిల్ ప్రచార యాత్రను జడ్జి ప్రశాంతి డివైఎఫ్ఐ జెండాను ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన డివైఎఫ్ఐ నూతన దిమ్మెను డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మద్దాల ప్రభాకర్ రావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జడ్జి ప్రశాంతి మాట్లాడుతూ డ్రగ్స్ కు అలవాటు పడిన కొంతమంది యువత పట్టుబడి చిన్న వయసులో కోర్టుకు వస్తున్నారని ఒక్కసారి వారికి శిక్ష పడితే వారి జీవితాలు నాశనం చేసుకుంటూ ఎందుకు పనికి రాకుండా పోతున్నారని అన్నారు.

## ఐఈడి పేలి ముగ్గురు గ్రామస్తులకు గాయాలు



**చర్ల, మహా:** ఛత్తీస్ ఘడ్ మద్దేడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎర్రగుఫా గ్రామస్తులు బందే పారా గ్రామానికి పొలం పనుల కోసం వెళుతుండగా పోలీసులు లక్ష్యంగా మావోయిస్టులు అమర్చిన ప్రెజర్ ఐ ఈ డి పేలి గోటే జోగా,నాగయ్య, బద్దె సునీల్ అనే ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.గాయపడ్డ వారిని చికిత్స కోసం అంబులెన్స్ లో మద్దేడు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకుని భద్రతా బలగాలు దర్యాప్తు చేస్తున్నారు.

## మాజీ వార్డు కౌన్సిలర్ పద్మావతి తప్పుడు ప్రకటనలు మానుకోవాలి



**ఇల్లెందు, మహా:** కాళీమాత గుడి వెనక స్మశాన వాటికకు వెళ్ళు బ్రిడ్జి నిర్మాణం విషయంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ కటకం పద్మావతి చేస్తున్న తప్పుడు ప్రకటనలు ఖండిస్తున్నామనీ రెండో వార్డు కాంగ్రెస్ నాయకులు చెన్నమల రామకృష్ణ హితవు పలికారు.శు క్రవారం ఆయన మాట్లాడు తూ కాళీమాత గుడి వెనక బ్రిడ్జి నిర్మాణం కోసం సింగరేణి సంస్థ ఇచ్చిన ఇనుప పైపులు రాడ్లు మాయం చేసింది ఎవరో మాకు తెలుసని వారి పై జిల్లా పోలీసు అధికారులు జిల్లా కలెక్టర్ అధికారులు ఇల్లందు మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ విచారణ జరిపించాలనీ కోరనున్నట్లు తెలిపారు. ఇల్లందు పురపాలక సంఘం స్పెషల్ ఆఫీసర్ జిల్లా కలెక్టర్ స్థాయి మహిళ అధికారిపై మాజీ వార్డు కౌన్సిలర్ కటకం పద్మావతి చేసిన తప్పుడు ఆరోపణలు పై వాట్సాప్ గ్రూప్ లలో పోస్టింగ్స్ పెడుతున్న విషయాలపై మున్సిపల్ కమిషనర్ ఇల్లందు పోలీసులకు ఫిర్యాదు చేసి, కేసు నమోదు చేయించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. నిధులు రాకముందే, నిధులు వచ్చినట్లుగా, సృష్టించి, తప్పుడు ప్రకటనలు జారీ చేస్తూ, వార్డు ప్రజలను పక్కదారి పట్టించాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.

# అంగరంగ వైభవంగా ప్రతిష్ట మహెూత్సవం





**నేలకొండపల్లి, మే 30 మహా:** మండలం లోని రాయగూడెం గ్రామంలో శుక్రవారం నాభిశిల బొడ్రాయి పున ప్రతిష్ట మహెూత్సవం లో భాగంగా జలబిందెల కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బలిహరణ కార్యక్రమంలో యువకులు ఉత్సవాహంగా పాల్గొన్నారు. బొడ్రాయి ఊరేగింపు లో గ్రామంలో భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఆటా, పాటలతో సందడి తో వేదమంత్రోచరణ నడుమ ఊరేగింపు నిర్వహించారు. బోడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎంపీపీ తీగ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ పతానాపు నాగయ్య, గ్రామ పెద్దలు బోయిన వేణు, తీగ రమణయ్య. వెన్నబోయిన శ్రీను, దేగల రోశయ్య, బోయిన బలరాం, నంబూరు నరేష్, గొడుగు చంద్రయ్య. తీగ వెంకట్రామయ్య, లక్క నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మిస్సెస్ ఇండియా మహమ్మద్ పర్వా ఆర్థిక సహాయం






**కూసుమంచి, మే28, మహా:** మండలంలోని మునిగేపల్లి గ్రామంలో మిస్సెస్ ఇండియా మహమ్మద్ పర్వా ఆధ్వర్యంలో పేదలకు ఆర్థిక సహాయం అందించారు. గ్రామంలోని పాతుర్తి పేరయ్య కుటుంబంలో 4గురు వికలాంగులు ఉండగా, ఈ విషయం తెలుసుకున్న మిస్సెస్ ఇండియా మహమ్మద్ ఫర్వా వారి కుటుంబానికి 10,000రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అంతే కాకుండా ప్రతి నెల కూడా తన తరుపున ఆ కుటుంబానికి ఎంతో కొంత సహాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కుటుంబం గురించి తన దృష్టికి తీసుకొచ్చి వారికి తన ద్వారా సహాయం చేపించిన కోసూరి పద్మ నీ ముక్కా సుభాషిణి నీ మిస్సెస్ ఇండియా మహమ్మద్ ఫర్వా ప్రశంసించారు. మునేగేపల్లి గ్రామంలో ఇలాంటి మంచి కార్యక్రమాలు చేసినందుకు మహమ్మద్ ఫర్వా కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

### గ్రామంలో మహిళలకు శానటరీ ప్యాడ్స్ పంపిణి..

మునిగేపల్లి గ్రామంలో పర్యటించిన మిస్సెస్ ఇండియా ఫర్వా, ఫీడ్ ఇండియా ఫౌండేషన్ ద్వారా శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు. వరల్డ్ మెనిస్ట్రియల్ హైజీన్ డే సందర్భంగా కూసుమంచి మండలం మునిగేపల్లి గ్రామంలో ఫీడ్ ఇండియా ఫౌండేషన్ తరుపున ఫీడ్ ఇండియా ఫౌండేషన్ ఫౌండర్ మిస్సెస్ ఇండియా మహమ్మద్ ఫర్వా గ్రామంలోని 150 మంది మహిళలకు శానిటర్ ప్యాడ్స్ ను ఉచితంగా పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ నెలసరి సమయంలో మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అందరికీ అదే లేదా తెలియజేయడం జరిగింది.అదే విధంగా మహిళలకు ప్రధానంగా సర్వేకల్ క్యాన్సర్ రావడానికి కారణాలు తెలియచేసి ఆ క్యాన్సర్ రాకుండా ఉండటానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అందరికీ అర్థం అయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో కోసూరి పద్మ,ముక్కా సుభాషిణి, వార్డు మెంబర్ రామా అచ్చమ్మ, ఐకెపి గ్రామ అధ్యక్షురాలు సిరిపురపు మరియమ్మ,గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ సైదులు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యసేవలు అందిస్తాం

## .... ఎమ్మెల్యే పాయం






**మణుగూరు, మహా:** బూర్గంపాడు మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రంలో రూ, 2 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్వహించనున్న ఆరోగ్య కేంద్రానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భూమి పూజ చేసారు. ప్రస్తుతం ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం హాస్పిటల్స్ సిబ్బందితో మాట్లాడి రికార్డ్స్ పరిశీలించారు. బూర్గంపాడు మండల కేంద్రంలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రం శిథిలావ్యవస్థ దెబ్బతిన్నందున జిల్లా కలెక్టర్ మరియు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో మాట్లాడి రూ,2 కోట్ల ఖర్చుతో నూతన భవనం నిర్మాణ పనులకు భూమి పూజ చేసుకున్నామని రోగులకు అన్ని రకాల వైద్య సేవలు ప్రభుత్వ ఆసుప త్రిలో అందేలా అధునాతన భవన నిర్మాణాన్ని ఆరు నెలల లోగా పూర్తి చేసేలా చర్య లు తీసుకుంటామన్నారు. పనుల నిర్మాణ అనుమతులు ఉన్న కాంట్రాక్టర్ ఆరు నెలల సమయంలో నాణ్యతగ పూర్తి చేయాలని, అందుకు సహకరి స్తామన్నారు. ఆస్పత్రిలో పరీక్షలు, వివిధ రకాల ఆపరేషన్లు, డెలివరీలు తదితర వైద్య సేవలు అందిస్తాన్నామన్నారు. కార్యక్రమానికి బూర్గంపాడు శిరీష , వైద్య సిబ్బంది , ప్రభుత్వ అధికారులు,బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైరా వంతెన వద్ద ఘోర ప్రమాదం

**వైరా, మహా:** వైరా నది పై ఉన్న హై లెవెల్ వంతెన వద్ద శుక్రవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కానీ అదృష్టవశాత్తు ప్రాణనష్టం జరగలేదు. తల్లాడ వైపు నుంచి కొబ్బరి బోండాలతో వస్తున్న వ్యాన్‌ను, వైరా వైపు నుంచి వస్తున్న కారును, 20 ఎంఎం ఐరన్ సువ్వలతో తల్లాడకు వెళ్తున్న లారీ ఢీ కొట్టింది. మొదట వ్యాన్‌ను ఢీ కొట్టిన లారీ, ఆ తర్వాత కారును ఢీ కొట్టింది. దీంతో కారు నదిలో పడిపోయింది. వంతెన వద్ద మున్సిపాలిటీ వేసిన చెత్తపై పడటంతో కారు పూర్తిగా మునిగిపోలేదు. కారులో ఉన్న ఐదుగురు సురక్షితంగా బయటపడ్డారు. అయితే కారులో ఉన్న మొగలిశెట్టి కోటేశ్వరరావుకు, లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వ్యాన్ డ్రైవర్‌కు, కారులోని రాజశేఖర్, గీత దంపతులు, వారి పిల్లలు జోత్న, తేజస్‌కి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాద సమాచారం అందుకున్న ఎస్సై రామారావు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని, పోలీసులు రెండు జేసీబీల సాయంతో వ్యాన్‌ను పక్కకు తొలగించారు. గాయపడినవారిని 108 వాహనంలో ఖమ్మం



ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంతో వైరా%-%తల్లాడ మార్గంలో ట్రాఫిక్ సుమారు కిలోమీటర్ మేర నిలిచిపోయింది. పోలీసుల జోక్యంతో ట్రాఫిక్ పునరుద్ధరించబడింది.

# పురుగుమందుల షాపులను తనిఖీ



**ఇల్లెందు, మహా:** పట్టణంలోని పురుగుమందుల షాపులను డీఎస్పీ చంద్రబాబు ఆధ్వర్యంలోతనికీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ షాపుల్లో రికార్డులుపరిశీలించి, పురుగుమందులు, విత్తనాలు ఉన్న నిల్వలు పరిశీలించారు. ఈ సందర్భంగా డి ఎస్ పి చంద్ర భాను మాట్లాడుతూ వ్యవ సాయ సీజన్ ప్రారంభం కానందున పెద్దఎత్తున నకిలీ విత్తనాలు మార్కెట్లోకి వచ్చే ప్రమాదముందని వాటి పట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలని కోరారు.ఎవరైనా నకిలీ విత్తనాలు,పురుగు మందులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ హెచ్ వో సత్యనారాయణ,ఎస్ ఐ సూర్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సీఐటీయూ 55వ ఆవిర్భావ దినోత్సవం



**ఇల్లెందు ,మహా:** సిఐటియు 1970 లో కార్మికుల నిర్బంధానికి వ్యతిరేకంగా ఉద్భవించింది. ఈ సందర్భంగా స్థానిక బిల్డింగ్ వర్కర్స్ అడ్డా పై సీఐటీయూ ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యం జెండా ఆవిష్కరణ ను సీటు నాయకులు కటకం రాజయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సీఐటియు మండల నాయకులు కామ నాగరాజు పాల్గొని మాట్లాడుతూ కార్మిక సమస్యల పరిష్కారం కోసం నాడు 1970లో సీటు ఉద్భవించిందని నేడు 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిల్డింగ్ వర్కర్స్ అడ్డా పై జెండాను ఆవిష్కరించామని నేడు కేంద్రం అధికారం లోఉన్న బీజేపీ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఆకులంగా ఉన్నదని కార్మిక,కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నదని అందులో భాగంగా 4లేబర్ కోడ్ లు తెచ్చారని దానికి వ్యతిరేకంగా సీటు సమరశీల పోరాటాలు చేస్తున్నాడని, జూలై 9 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సత్య నారాయణ కోరి,ఎన్ శ్రీనివాస్,ఎడ్ల రమేష్, మహమూద్,భద్రూ,వెంకన్న,వెంకటేశ్వర్లు, రషీద్ , కొమరయ్య, రమేష్ ,యాలాద్రి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభాలపై వైర్ల వ్యవస్థపై సమీక్ష

**ఖమ్మం, మహా:** ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో విద్యుత్ స్తంభాలపై కేబుల్ టీవీ, ఇంటర్నెట్ వైర్ల వ్యవస్థపై ఈరోజు జిల్లా విద్యుత్ అధికారి ఇనుగుర్తి శ్రీనివాసచారి గారి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. కేబుల్, ఇంటర్నెట్ సంస్థల వైర్లు విద్యుత్ స్తంభాలపై అస్తవ్యస్తంగా ఉండడం వల్ల విద్యుత్ సిబ్బందికి సమస్యలేకాక ప్రజలకు ప్రమాదాలు తలెత్తుతున్నాయని అధికారులు తెలిపారు. కొన్ని చోట్ల ఈ వైర్లు వేలాడుతూ ఉండడం, విద్యుత్ రిపేర్ సిబ్బంది పనిచేయలేని పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ అధికారులు శ్రీ నంబూరి రామారావు, సిహెచ్ నాగార్జున, యాదగిరి, తదితరులు, అలాగే కేబుల్, ఇంటర్నెట్ సంస్థల ప్రతినిధులు సంజీవరావు, వెంకన్న, సందీప్ రెడ్డి, వీరస్వామి, శ్రీధర్, శ్రీనాథ్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి మాఫియాకు దెబ్బ



**ఖమ్మం, మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి ప్రధాన అడ్డంకిగా మారిన అవినీతిపై అంతర్లీనంగా సాగుతున్న పోరాటంలో ఎస్బీ డీఎస్పీ వై. రమేష్ నిరంతరం అంచెలు అధిరోహిస్తున్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో రాజకీయ అండదండలతో పెరుగుతున్న అవినీతిని నిర్భయంగా ఎదుర్కొంటూ, దర్యాప్తులో అపూర్వ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్న ఆయనకు ఆ రాష్ట్ర స్థాయిలోనే గుర్తింపు లభించడం గర్వకారణం. అవినీతిపై అతికఠినంగా వ్యవహరించిన ఆయన నాయకత్వానికి గుర్తింపుగా, ఏసీబీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ విజయకుమార్ స్వయంగా నగదు రివార్డ్ అందించడం, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం సంస్కరణల పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తోంది.



## ఉపాధి హామీ పథకాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే కోరం కనకయ్య

**టేకులపల్లి - మహా:** ఉపాధి హామీ పథకాన్ని పేదలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, అన్నారు. టేకులపల్లి మండలం కొప్పురై, గ్రామపంచాయతీ రాజారం తండాలో ఉపాధి హామీ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఉపాధి శ్రామికులకు రాజారామ్ తండా, లో 100 బాస్కెట్లు 60 గడ్డపారలు పంపిణీ చేశారు. బోడు గ్రామపంచాయతీ, బోడు గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు 100 బొచ్చులు 60 గడ్డపారులు అందజేశారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎంపీడీవో ఏపీవో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం రేకులతండ గ్రామంలో వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు, టేకులపల్లి ఎస్ఐ ఏ. రాజేందర్ తెలిపిన వివరాలకుగా ఇస్లావత్ రామ నిన్న రాత్రి సుమారు 11 గంటలకు గ్రామంలోని గవర్నమెంట్ హై స్కూల్ కిచెన్ రూమ్ పైన ఇనప రాడ్డుకి చున్నితో ఉరివేసుకొని మృతి చెందినట్లు దీనిపై మృతిని భార్య హరిత ఫిర్యాదు మేరకు చేస్తూ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## విత్తనాలు బ్లాక్ చేస్తే కఠిన చర్యలు: సీఐ

**కారేపల్లి, మహా:** పెరెన్నిగల కంపెనీ విత్తనాలంటూ వాటిని బ్లాక్ లో విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో కారేపల్లి మండలంలోని విత్తన డీలర్లు, షాపు యాజమానులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో సీఐ మాట్లాడుతూ షాపులో విక్రయాలు చేస్తున్న విత్తనాలకు సంబంధించి అన్ని దృవీకరణ పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. విత్తనాలను ఎంఆర్పీ ధరకు మించి అమ్మకాలు సాగించవద్దన్నారు. గ్రామాల్లో అనాధికారిక అమ్మకాల సమాచారం తెలిస్తే వెంటనే తెలియజేయాలని కోరారు. నిషేధిత బీటీ%-%3 విత్తనాలు అమ్మకాలు చేయవద్దని వాటితో పర్యావరణంతోపాటు మానవ మనుగఢకు ముప్పు ఉంటుందన్నారు. ్లటకోసెట్ కలుపు మందు అమ్మకాలుచేయవద్దని, అమ్మకాలు చేసిన వారిపై, దానిని వినియోగించిన రైతులపై కూడా కేసులు పెట్టటం జరుగుతుందని హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగమందులు అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్సై ఎన్.రాజారాం, ఏవో బీ.అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పిద్దాం



**మణుగూరు,మహా:** తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రచార జాతా మణుగూరు మండలంలోని సాంబాయి గూడెం,రామానుజవరం, కొండాయిగూడెం, తిర్లాపురం, దమ్మక్క పేట,మణుగూరు సురక్షా బస్టాండ్ , ఫ్లవర్ మార్కెట్, అంబెడ్కర్ సెంటర్ ,సమితి సింగారం , తొగ్గూడెం తదితర ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ బడుల విశిష్టత గురించి వివరించారు. కమిటీ ద్వారా కల్పిస్తున్న సౌకర్యాలను ఇంగ్లీష్ మీడియం, కంప్యూటర్ ఎడ్యుకేషన్ ద్వారా విద్యా భోధన నిర్వహిస్తున్న తీరును వివరించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు , ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయని తెలియజేశారు. గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని టీఎస్ యుటిఎఫ్ శ్రేణులుశుక్రవారం నుండి 5 రోజులపాటు జిల్లాలో ప్రచారం నిర్వహిస్తాయని తెలియజేశారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్లు ఉంటారని తల్లిదండ్రులకు వివరిస్తామని తెలియజేశారు. తల్లిదండ్రుల ఆశను ప్రైవేటు విద్యా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని, చదువుల నాణ్యతలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయని, సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టం అని, మన ఊరు – మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌళిక వసతుల కల్పన మెరుగైందని తెలియజేశారు. మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పించి బడికి అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే తప్పనిసరిగా బడి నిలబడుతుందని తెలియజేశారు. పిల్లలకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుతుంది. తల్లిదండ్రులకు ఫీజుల భారం తగ్గుతుందని కనుక తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రచార జాతాలో జిల్లా అధ్యక్షులు బి మురళీ మోహన్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్.కృష్ణ జిల్లా కార్యదర్శి లు బి. రాము, ఎస్.విజయకుమార్,మణుగూరు మండల ప్రధాన కార్యదర్శి మీరా హుస్సేన్, ఉపాధ్యక్షులు తోట విజయలక్ష్మి ,స్వరూప రాణి సునీత పూనెం నాగేశ్వరావు,నర్సింగరావు పాల్గొన్నారు.

## విత్తన షాపులను తనిఖీ చేసిన టాస్క్ పోర్స్

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలంలోని విత్తన షాపులను టాస్క్ పోర్స్ టీమ్ శుక్రవారం తనిఖీ చేసింది. కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం, ఏవో బీ.అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో టాస్‌ఫోర్స్ విత్తనషాపులను క్షుణంగా తనిఖీలు చేశారు. దుకాణాలలో విత్తనాల స్టాక్, అమ్మకాలు, కొనుగోలు రిజిస్టర్లను తనిఖీ చేసారు. అనుమతి లేని విత్తనాలను దుకాణాలలో ఉంచటం, అమ్మకాలు చేయటం చేస్తే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



# ఖమ్మంలో నకిలీ పత్తి విత్తనాల గుట్టు రట్టు

- రైతుల ప్రాణాలతో చెలగాటం .. ముఠాలకు కఠిన బుద్ధి
- ఏన్కూరు, రేపల్లెవాడ, మదిరలో ఆకస్మిక దాడులు
- 9 మంది అరెస్ట్ .. టన్నుల విత్తనాలు స్వాధీనం
- విత్తన కంపెనీల ముసుగులో మోసగాళ్లు
- రైతులూ అప్రమత్తంగా ఉండండి



**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లాలో రైతులను లక్ష్యంగా చేసుకొని నకిలీ పత్తి విత్తనాల ముఠాలు పన్నిన మాయాజాలం పోలీసుల దాడులతో వెలుగు చూసింది. బ్రాండెడ్ కంపెనీల ప్యాకింగ్ లేబుళ్లు వేసి, అధిక దిగుబడి పేరుతో రైతులను మోసం చేస్తూ కోట్ల రూపాయల విలువ చేసే నకిలీ విత్తనాలను రాష్ట్రవ్యాప్తంగా విక్రయించే ముఠా ఖమ్మంలో తమ వల విస్తరించినట్లు గుర్తించారు. ఇటీవల పోలీసులు వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి నిర్వహించిన సంయుక్త దాడులలో మూడు పెద్ద ముఠాలు, తొమ్మిది మంది నిందితులు, సుమారు 560 కేజీల నకిలీ పత్తి విత్తనాలతో అరెస్టయ్యారు. ఈ దాడుల పర్యవసానంగా రైతులు ఎంతటి మోసానికి గురవుతున్నారో స్పష్టంగా బట్టబయలైంది. పత్తి వేసే కాలంలో నమ్మకమైన విత్తనాల కోసం ఎదురు చూస్తున్న రైతులను లక్ష్యంగా చేసుకొని, "అడ్వాన్స్ 555", "అరుణోదయ", "పల్లవి" వంటి పేర్లతో ఉన్న నకిలీ ప్యాకెట్లను మార్కెట్ లోకి దించి వేలాది మంది రైతుల ఆదాయం, ఆశలను దోచుకున్న ఈ ముఠాల పాశవికత అధికార యంత్రాంగాన్ని గజగజలాడేలా చేసింది.

### ఏన్కూరు నుంచి ప్రారంభమైన దర్యాప్తు...

దాడుల శ్రేణిలో మొదటగా ఏన్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏనుకూరు గ్రామంలో స్థానిక రైతు గాజుల నరసింహారావు ఇంటిపై పోలీస్ బృందం దాడి చేసింది. అతని వద్ద "అడ్వాన్స్ 555" పేరుతో సుమారు 90 కేజీల పత్తి విత్తనాలు, 2.5 లీటర్ల క్లోరోపైరిఫాస్ , ప్యాకింగ్ మెటీరియల్, సీలింగ్ మెషిన్, మరియు ఖాళీ ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ఆ విత్తనాలు మైలవరం మండలంలోని శాలివాహన అనే వ్యక్తి నుండి తెచ్చుకున్నదిగా నరసింహారావు అంగీకరించాడు. అతడు నకిలీ విత్తనాల సరఫరా ముఠాలో మూడో స్థానంలో ఉన్నట్టు పోలీసులు పేర్కొన్నారు. శాలివాహన తన ఇంటినే తయారీ కేంద్రంగా మార్చి రైతులను మోసం చేస్తున్నట్లు స్పష్టమైంది.

### రేపల్లెవాడ వద్ద రెండు లక్షల విలువైన విత్తనాల పట్టివేత..

రెండవ దాడి రేపల్లెవాడ గ్రామ శివారులో జరిగింది. వెనిగండ్ల శ్రీహరిరావు అనే వ్యక్తి వ్యవసాయ భూమిలో దాచి ఉంచిన 210 కేజీల నకిలీ విత్తనాలు, వీటికి సంబంధించిన ఖాళీ ప్యాకెట్లు, సీల్ పెట్టే మెషిన్లు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ఈ విత్తనాలు బాపట్ల జిల్లా నుండీ తెప్పించి, ఖమ్మం జిల్లాలో ప్రామాణిక పత్తి విత్తనాలుగా అమ్ముతున్నట్టు వెల్లడైంది. కిలోను రూ. 2600లకు విక్రయిస్తున్న ఈ ముఠా గడిచిన నాలుగు వారాలలో శాతశాతం మంది రైతులను మోసగించిందని సమాచారం. ఈ కేసులో ఏడు మంది అరెస్టయ్యారు.

### పల్లవి బ్రాండ్ మాయ ...

మూడవ కేసులో పోలేటి కోటేశ్వరరావు అనే వ్యక్తి ఇంటిపై దాడిచేసిన పోలీసులు, "పల్లవి" పేరుతో ఉన్న నకిలీ విత్తనాల ప్యాకెట్లు, రైజోబెల్ మందులు, ప్యాకింగ్ మెటీరియల్, ప్యాకింగ్ మెషిన్లు పట్టుబడినట్లు తెలిపారు. ఈ ముఠా తెనాలిలో ఉన్న రవి అనే వ్యక్తితో కలిసి పనిచేస్తున్నట్టు అనుమానం వ్యక్తమైంది. ఇద్దరినీ అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. వీరు తక్కువ ధరకు మందులను కొనుగోలు చేసి, విత్తనాల్లో కలిపి రైతులకు అధిక దిగుబడులుగా ప్రచారం చేస్తూ కోట్ల రూపాయల లాభాలు గడిపారు.

### పోలీసుల నిఘా పటిష్టత

ఈ దాడులలో ముఖ్యంగా వ్యవసాయ శాఖ అధికారులు, ఖమ్మం పోలీస్ టాస్క్ ఫోర్స్ బృందాలు సమర్థంగా పనిచేశాయి. ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నేతృత్వంలో జరిగిన ఈ దాడులు రాష్ట్రవ్యాప్తంగా నకిలీ విత్తనాల ముఠాలకు హెచ్చరికగా నిలిచాయి. ఆయన మాట్లాడుతూ, "రైతులపై మోసం చేసే దళారులు, ముఠాలకు మా వద్ద ఊరట లేదు. వ్యవసాయ శాఖతో కలసి గ్రామస్థాయిలోనూ నిఘా పెంచుతాం," అన్నారు. ఏసీపీ కల్లూరు రఘు, సత్తుపల్లి సీఐ ముత్తులింగం, ఎస్సై రఫీ, హరిత, ఇతర వ్యవసాయ అధికులు ఈ దాడులలో కీలక పాత్ర పోషించారు. వారి సమన్వయంతో మూడు ముఠాల దంతం విరగబడ్డది. ఈ ఘటనలపై అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపిన అనంతరం, ఏన్కూరు గ్రామం, మదిర మండలం పరిధిలో నకిలీ విత్తనాల నిల్వలు గుర్తించారు. ఈ రెండు ప్రాంతాల్లోని దాడుల్లో నకిలీ విత్తనాలను పట్టుకొని కేసులు నమోదు చేసి నలుగురిని అరెస్ట్ చేశారు. ఏన్కూరు గ్రామంలో గాజుల నరసింహారావు అనే వ్యక్తి ఇంటిలో నిర్వహించిన తనిఖీల్లో భారీగా నకిలీ విత్తనాలు బయటపడ్డాయి. తన ఇంటిని గోదాముగా మార్చుకుని విత్తనాల సంచులను నిల్వ ఉంచినట్లు అధికారులు గుర్తించారు. నకిలీ విత్తనాల సంచులపై నకిలీ స్టిక్కర్లు అతికించి, వాటిని మౌలికంగా ఎలాంటి ధృవీకరణ లేకుండానే రైతులకు విక్రయించేందుకు సిద్ధంగా ఉంచినట్లు తేలింది.

### రైతులకు హెచ్చరిక .. అనుమతి లేని విత్తనాలు వద్దు...

ఈ సంఘటనల నేపథ్యంలో రైతులు తమ భద్రతకు తాము బాధ్యత వహించాల్సిన అవసరం ఏర్పడింది. నిర్దిష్టంగా అనుమతి పొందిన కంపెనీల నుండి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, తెలియని వ్యక్తులచే తక్కువ ధరకు అమ్మబడుతున్న విత్తనాలను కొందురాదని రైతులకు హెచ్చరికలు జారీ చేశారు. "తక్కువ ధరకే ఎక్కువ దిగుబడి అనే మాట వెనుక మోసం దాగి ఉంటుంది" అని కమిషనర్ అన్నారు.

### మారుతున్న ముఠా మోసాల తంతు...

తెలంగాణ రాష్ట్రంలో నకిలీ విత్తనాల కేసులు కొత్తవి కావు. గడచిన దశాబ్దకాలంలోనే పత్తి, మిరప, వరి విత్తనాలలో ఎన్నో ముఠాలు పట్టుబడ్డాయి. కానీ మళ్ళీ మళ్ళీ పునరావృతమవుతుండటం, నిఘాలో బలహీనతలు, సకాలంలో సమాచారం లేనిది కారణంగా రైతులు మోసపోతున్నారు. తక్కువ ఖర్చుతో విత్తన తయారీ, నకిలీ ప్యాకేజింగ్ సౌకర్యం, గ్రామీణ ప్రాంతాలలో సమాచార లోపం - ఇవన్నీ ముఠాలకు కలిసి వస్తున్న అంశాలు.





# లొంగిపోయిన 17 మంది మావోయిస్టు దళసభ్యులు

**భద్రాద్రి కొత్తగూడెం, మే 30 (మహా):** భద్రాద్రి కొత్తగూడెంజిల్లా పోలీసులు మరియు 81 మరియు 141 సి ఆర్ పిఎఫ్ బెటాలియన్ అధికారులు , ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న "ఆపరేషన్ చేయూత' కార్యక్రమం ద్వారా లొంగిపోయిన సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంమరియు పోలీసు శాఖ కల్పిస్తున్న సదుపాయల గురించి తెలుసుకుని, నక్సలిజాన్ని విడనాడి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న (17) మంది నిషేదిత మావోయిస్టుపార్టీ సభ్యులు ఎసిఎం-02, పార్టీ మెంబర్లు 04, మిలీషియా మెంబర్లు -11 మొత్తం 17 మంది, శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సమక్షంలో లొంగిపోయి జీవన స్రవంతిలో కలవడంజరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వెల్లడించారు. శుక్రవారం జిల్లా ఎస్పీ బిరుదురాజు రోహిత్ రాజు కొత్తగూడెం హేమచంద్రపురంలోని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ వివరాలను వెల్లడించారు. ఈ సంవత్సరం జనవరి-2025 నుండి ఇప్పటి వరకు వీరితో కలిపి 282 మంది మావోయిస్టు దళసభ్యులు వివిధ హెూదాలలో డివి సిఎం 1, ఎసిఎంలు 13, పిఎంలు 32, మిలీషియా మెంబర్లు 105, ఆర్పీసి మెంబర్లు 33, డిఎకెఎంఎస్/కెఎంఎస్ 47, సిఎన్ఎం మెంబర్లు 30, జి ఆర్ డి మెంబర్లు 21, జనజీవన స్రవంతిలో కలిసి తగిన పునరావాస సౌకర్యాలను పొందారని ఎస్పీ తెలిపారు. ప్రస్తుతం సీపీఐ(మావోయిస్టు) సాయుధదళాల సంచారం తెలంగాణ-ఛత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలలో ఉందని, ఈ సరిహద్దు గ్రామాల ప్రజలు ఎట్టి పరిస్థితులలో మావోయిస్టు దళాలకు సహకరించకూడదని, మావోయిస్టుల సమా చారం తెలిసినట్లయితే వెంటనే దగ్గరలోగల పోలీస్టేషన్లలో గాని లేదా



జిల్లా ఉన్నతాధికారులకుగాని తెలియజేయాలి. ఇలా ప్రజలు అందించిన సమాచారం ద్వారానే ఇటీవల ములుగు జిల్లాలో (20) మంది సాయుధ దళ సభ్యులను అరెస్టు చేయడం జరిగింది, అలాగే(12) ఆయుధాలను కూడా జప్తు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. చికిత్స కంటే నివారణే మేలు: జన జీవన స్రవంతిలో కలిసిన అజ్ఞాత సాయుధ దళ మావోయిస్టులకు తెలంగాణ ప్రభుత్వం, తరపున పోలీస్ శాఖ వెను వెంటనే తగిన రివార్డును ఇవ్వడం జరుగుతుందని, ఛత్తీస్ ఘడ్ ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ సహకారంతో అవసరమైన దీర్ఘకాలిక పునరావాస చర్యలు కూడా తీసుకొనబడతాయని ఎస్పీ తెలిపారు. మావోయిస్టు అజ్ఞాత సాయుధ దళాలు తెలంగాణ ప్రాంతంలో సంచరించినట్లయితే ఏ ఒక్క దళసభ్యుడు కూడా పోలీసు శాఖ తీసుకునే చట్టపరమైన చర్యల నుండి తప్పించుకోలేదని ఎస్పీ రోహిత్ రాజు హెచ్చరించారు. దానికి ఉదాహరణ గత సంవత్సరం 2024లో ఇటీవలే వివిధ ప్రాంతాలలో కర్రెగుట్టలతో పాటు జరిగిన ఎదురుకాల్పులలో మావోయిస్టులు మొత్తం (31) మంది తమ విలువైన ప్రాణాలను కోల్పోవడాన్ని మనం మరువకూడదని, తెలంగాణ ఎన్నటికీ మావోయిస్టులకు ఆశ్రయం కాజాలదని, ఇక్కడి ప్రజలు చాలా చైతన్యవంతులని, వారు కాలం చెల్లిన, ఆచరణాత్మకం కాని సిద్ధాంతాలను పరిగణలోకి తీసుకునే కాలం ఎప్పుడో చెల్లిపోయిందని, మావోయిస్టులకు ఇప్పుడు 'చావోరేవో' కంటే నివారణే మేలని గ్రహించాలని ఎస్పీ రోహిత్ రాజు హితవు పలికారు. అనుభవ పూర్వక సూచన ఏమిటంటే, అజ్ఞాత దళసభ్యులు, వారికి సహకరించే మిలీషియా మరియు ఆర్పిసి సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జన జీవన స్రవంతిలో కలిసి తమ తమ కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవనం గడిపేందుకు, తమ తమ అభివృద్ధికి కావలసిన పునరావాస సౌకర్యాలు కల్పించేందుకు తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు కృషిచేస్తారని ఎస్పీ రోహిత్ రాజు హామీనిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో పాటు కొత్తగూడెం అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి.నరేందర్,భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,141 బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ ప్రీతా,81 బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ రవిశర్మ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, చర్ల సీఐ రాజు వర్మ, ఆర్ఐ ఆపరేషన్స్ రవి మరియు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## దేవాలయ భూములు పెరిగిన కౌలు వేలం

**నేలకొండపల్లి, మే 30 మహా :** మండల కేంద్రంలోని శ్రీ ఉత్తరేశ్వరస్వామి దేవాలయం కు చెందిన భూముల కౌలు వేలం పాటలో ఈ ఏడాది కౌలు పెరిగింది. సర్వే నెంబర్ 60, 62 లోని 3.29 ఎకరాల భూమి కి సంబంధించి శుక్రవారం దేవాలయంలో వేలం పాటు కౌలు నిర్వహించారు. కాగా గతేడాది రూ.30 వేల కు పాటలో కైవసం చేసుకున్నారు. ఈ ఏడాది నిర్వహించిన పాటలో రెట్టింపు పెరిగింది. రూ.67 వేల కు కౌలు లో సాధించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ఈవో కాముని శ్రీకాంత్, దేవాదాయ శాఖ పర్యవేక్షకులు వెంకటేశ్వరరావు. ఆలయ పూజారి శివయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.నేడు రాజగోపాలస్వామి దేవాలయం భూమలు కౌలు వేలం మండల కేంద్రం లోని రాజగోపాలస్వామి దేవాలయం కు చెందిన -నేలకొండపల్లి, బోదులబండ లో ఉన్న భూముల కౌలు వేలం మండల కేంద్రం లోని రాజగోపాలస్వామి దేవాలయం కు చెందిన నేలకొండపల్లి, బోదులబండ లో ఉన్న భూముల కౌలు వేలం నిర్వహిస్తున్నట్లు ఈవో శ్రీకాంత్ తెలిపారు. ఆసక్తి గల రైతులు వేలం పాటలో పాల్గొనాలని సూచించారు.

## గుండెపోటుతో యువ రైతు మృతి



**కారేపల్లి, మహా:** గుండెపోటుతో యువ రైతు మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం మంగళితండాలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. మంగళితండాకు చెందిన పిల్లలమర్రి వెంకటేష్(35) శుక్రవారం ఉదయం గ్రామస్తులతో వ్యవసాయంపై చర్చించిన వెంకటేశ్ చాతిలో నొప్పి వస్తుందని, కడుపులో గ్యాస్ వల్ల ఇలా వస్తుందని ఇంటికి వెళ్ళి మంచంపై పడుకున్నాడు. పడుకున్న వెంకటేశ్ ఎంతకి లేవక పోవటంతో భార్య ఉమ తట్టి లేపే ప్రయత్నం చేసింది. వెంకటేష్ నుండి ఎలాంటి స్పందన లేక పోవటంతో కుటుంబ సభ్యులకు తెలిపి ఆసుపత్రికి తీసుకవెళ్లే ప్రయత్నం చేసిన ఫలితం లేకుండా పోయింది. మృతునికి భార్య ఉమా, ఇద్దరు కుమార్తెలు కీర్తన, అనదిత, ఒక కుమారుడు నిశాంత్ ఉన్నా%యి%స్త్ర. అందరితో కలుపుగోలుగా ఉంటూ ఆదర్శరైతుకు పేరుతెచ్చుకున్న వెంకటేశ్ మృతితో గ్రామంలో విషాధచ్చాయలు నెలకొన్నాయి.

## పులిగుండాల ఎకో టూరిజం అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**ఖమ్మం, మహా:** అడవిని నరకటం దేశద్రోహం కంటే ఎక్కువ అని, ఆలాంటి వారిని ఉపేక్షించేది లేదని, అడవిని నరికితే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం కనకగిరి అర్బన్ ఫారెస్ట్ పులి గుండాల ప్రాజెక్టు వద్ద ఏకో టూరిజం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి పరిశీలించారు. పర్యాటకుల రవాణా కోసం నూతనంగా ఏర్పాటు చేసిన వన విహారి బస్సు ను మంత్రి ఈ సందర్భంగా ప్రారంభించారు.



అనంతరం ఫోటో ఎగ్జిబిషన్ తో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, పులి గుండాల ప్రాజెక్టు చరిత్ర, పర్యాటక అభివృద్ధి పనుల పురోగతి ని మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత నలభై సంవత్సరాల క్రితం పులి గుండాల చుట్టు పక్కల గ్రామాలకు నీటి కరువు ఉండేదని, పులిగుండాల ప్రాజెక్టు నుండి ఇక్కడ ప్రజలు స్వయంగా కాలువ త్రవ్వుకొని చెరువులు నింపుకొని పంటలు పండించుకునే వారని పులిగుండాల ప్రాజెక్టునే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు జీవనాధారం అని తెలిపారు. ప్రకృతి అందాలు భవిష్యత్తు తరాలు చూసేలా అడవిని కాపాడుకోవాలని అడవిని నరకటం అంటే దేశ ద్రోహం చేసిన దాని కంటే ఎక్కువ అని అడవి నరకొద్దు అన్నందుకే గతంలో రెండు సార్లు నేను ఓడిపోయానని, ఓడిపోయిన ఫర్యాలేదు కానీ అడవిని నరకొద్దని, నరికితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు అదేశాలు ఇచ్చారు. టూరిజం ఉంటేనే దేశాలు అభివృద్ధి చెందుతాయని, పులి గుండాల ప్రాజెక్టు కు పక్క రాష్ట్రాల నుండి ప్రజలు వచ్చేలా చూసి ఏకో టూరిజంగా అభివృద్ధి చెందేలా చూసుకోవాలని తెలిపారు. పులి గుండాల ప్రాజెక్టు ను సెంటర్ పాయింట్ చేసి అభివృద్ధి చేస్తే పల్లెలబాయి గుట్ట వరకు టూరిజం కోసం వచ్చిన ప్రజలు నేరుగా భద్రాచలం వెళ్ళి రాములోరిని దర్శించుకోవచ్చని అన్నారు. పకృతి అందాలు భవిష్యత్తు తరాలు చూసేలా అడవిని కాపాడుకోవాలని ఫారెస్ట్ ను నరికారని తెలిస్తే ఆ భాద్యత ఫారెస్ట్ అధికారులదే అని మంత్రి హెచ్చరించారు.

# ఎరువుల షాపులపై కొరవడిన తనిఖీలు

- విత్తనాలు ,పురుగు మందుల కొనుగోళ్లపై రైతులకు అవగాహన రాహిత్యం
- ఆంధ్రా నుండి దిగుమతి అవుతున్న పత్తి విత్తనాలు
- పత్తి సాగుపై కొరవడిన సాగు పరిశీలన
- అయోమయంలో రైతన్నలు
- నామ మాత్రంగా సదస్సులు



**దమ్మపేట ,మే30 మహా:** ఖరీఫ్ సీజన్ రానే వచ్చింది.వరి సాగు చేసే రైతన్నలు భూముల వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఏ సమయంలో ఏ విధమైన సాగు పద్దతులు పాటించాలి..? ఏ విధమైన విత్తనాలు కొనుగోలు చేయాలి..? ఎంత విస్తీర్ణంలో ఎంతశాతం విత్తనాలను చల్లాల్సి ఉంది..? ఏఏ దశలలో ఏఏ రకాల మందులు ,పురుగు మందులు పిచికారీ చేయాలనే తదితర అంశాలపై రైతన్నలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఉన్న వ్యవసాయ శాఖాధికారులు , అనుబంధ క్లస్టర్ అధికారులు పల్లెల్లో కనబడటం లేదని ,కేవలం నామ మాత్రం గా రైతు అవగాహన సదస్సులను అక్కడక్కడ ఏర్పాట్లు చేసి ,వారికి అనుకూలంగా ఉన్న కొన్ని ప్రచార సాధనాల ద్వారా ప్రకటనలు ఇవ్వడమే నిత్య కృత్యంగా మారిందని రైతులు కొందరు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఒకానొక దశలో వ్యవసాయ శాఖాధికారులను నేరుగా కలిసే ప్రయత్నాలు చేద్దామని యత్నించిన ప్పటికి అందుబాటులో లేరనే వాదనలు సైతం మండలంలో విస్తృతంగా ఉన్నాయి. వ్యవసాయ శాఖాధికారి కార్యాలయం గతంలో ఉండేదని ,ఇప్పుడు అది రైతు వేధికలకే పరిమితం అయ్యిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్న తరుణంలో పల్లెల్లో ,ముఖ్యంగా గిరిజన గ్రామాల్లో రైతులకు శాస్త్రవేత్తలు ద్వారా తగు సూచనలు ,సలహాలను అందించాల్సి ఉందని ,వాటి సంగతే అధికారులు పట్టించుకోవడం లేదని గిరిజన రైతులు కొందరు ఆరోపిస్తున్నారు. ఎరువులు ,పురుగు మందుల దుకాణాల ను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అధికారులు నామ మాత్రంగా పరిశీలనలు చేస్తూ ప్రజలను ,రైతులను మభ్యపెడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### ఆంధ్రా నుండి తెలంగాణకు దిగుమతి అవుతున్న పత్తి విత్తనాలు

పోడు పట్టాలు పొందిన అనేకమంది గిరిజన రైతులు మండలంలో అనేకమంది పత్తిసాగునే ఎంచుకున్నారు. జగ్గారం ,అంకంపాలెం తదితర గిరిజన ప్రాంతాల్లో పత్తి సాగు శరవేగంగా ముందుకు సాగుతోంది. గత ఐదారేళ్ళుగా పత్తి సాగులో ఉన్న రైతులకు మండలంలోని వ్యవసాయ శాఖాధికారు లు ఏనాడు కూడా సరైన సూచనలు ,సాగు విధానంపై అవగాహన కల్పించలేదని ఆ ప్రాంత గిరిజనులు ఆవేదన చెందుతున్నారు.

### పత్తి విత్తనాలు తెలంగాణకు దిగుమతి ఎలా?

ప్రతి ఎరువుల దుకాణాలు పరిశీలన చేసినట్లైతే ఏఏ విత్తనాలు ఎక్కడి నుండి సరఫరా చేస్తున్నారో...? వాటి వే బిల్స్ , ఇన్వాయిస్ లు , బిల్లులు పరిశీలన చేస్తే ఎక్కడి నుండి తరలి వస్తున్నాయనే విషయం అర్థం అవుతోంది. ఎటువంటి అనుమతులు లేని కొందరు దళారీ వ్యాపారులు పత్తి విత్తనాలు దిగుమతి చేసుకుంటూ గిరిజనులను మోసం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. పత్తి విత్తనాలలో ఏవి నాణ్యమైన విత్తనాలో....? ఏవి నకిలీ విత్తనాలో తేల్చి చెప్పాల్సిన అధికారులు మాత్రం మీనమేషాలు లెక్కిస్తున్నారంటూ గిరిజనులు ఆవేధన చెందుతున్నారు.

### కొరవడిన భూసార పరిక్షలు

అనుభవజ్ఞులై న వ్యవసాయ శాస్త్రవేత్తలు భూసార పరిక్షలు చేసి ఏ భూములు ,ఏ విధమైన వ్యవసాయ సాగుకు సానుకూలంగా ఉంటాయనే విషయాన్ని రైతులకు తెలియజేయాల్సి ఉంది. అటువంటి దిశగా అధికారుల పనితీరు కనిపించడం లేదని రైతులు దిగులు చెందుతున్నారు. అడపా దడపా నామ మాత్రంగా సభలు పెట్టి ,గోరంత దానిని కొండంత ప్రచారం చేసుకుంటున్నారని ,చిత్తశుద్ధితో రైతులకు మేలు చేయాలనే ఆలోచన లేదని గిరిజనులు ఆరోపిస్తున్నారు.

### సబ్సిడీపై నిలిచిన విత్తనాల సరఫరా

గత ప్రభుత్వాలు సబ్సిడీ పై ఎరువులు ,పురుగు మందులను సరఫరా చేసేవారు. నేడు అటువంటి సబ్సిడీలు లేక రైతులు అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ప్రతి సంవత్సరం ఏఏ రైతులు ఏఏ పంట ను సాగు చేస్తున్నారు...? ఎంత విస్తీర్ణంలో ఏ విధమైన వ్యవసాయ సాగు జరుగుతుంది..? ఏ విదమైన ఎరువులు ,పురుగుమందులు ,విత్తనాలు అవసరం ఉంటాయనే అంశాలను రైతు వేదికలలో ప్రదర్శనలు చేయాల్సి ఉండగా అటువంటి చర్యలపై కనీసం దృష్టి పెట్టడం లేదనే విమర్శలు రైతులనుండి తరచుగా విపిస్తున్నాయి. ఈ విషయమై వ్యవసాయ శాఖాధికారి ని వివరణ అడిగేందుకు యత్నించగా అందుబాటులో లేరు.



## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు ఎస్ఐపి సంతోష్

**నెలకొండపల్లి, మే 30 మహా:** రైతులను నష్టపెట్టే నకిలీ విత్తనాలను దుకాణాల వికరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐపి సంతోష్ హెచ్చరించారు. మండల పరిధిలోని రైతులు తమకు కావాల్సిన ఎరువులను, విత్తనాలను గవర్నమెంట్ ఆమోదం కలిగిన షాపులలో మాత్రమే కొనుగోలు చేయాలి, అపరిచితులు గ్రామాల్లోకి వచ్చి తక్కువ రేట్ కి మంచి విత్తనాలు, ఎరువులు అంటూ అమ్ముతామని నమ్మించిన మోసపోవద్దు,విడిగా ఎవరైనా ఎరువులు, విత్తనాలు అమ్మినట్లయితే వారి వద్ద కొనుగోలు చేయరాదు, అలాంటి వారు ఎవరన్నా అమ్మినట్లయితే పోలీస్ వారికి సమాచారం తెలియజేయగలరు. షాపులో యందు తప్పనిసరిగా ఎరువులు మరియు విత్తనాలకు సంబంధించిన రికార్డ్స్ ను కచ్చితంగా నమోదు చేయగలరు. ఎరువుల షాపులో యందు నాసిరకం ఎరువులు గాని, విత్తనాలు గాని రైతులకు అమ్మినట్లయితే వారిపై చట్టరీత్య చర్య తీసుకొబడును అని నేలకొండపల్లి ఎస్సై సంతోష్ తెలియజేశారు.

## నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండండి



**ఖమ్మం , మహా:** కుటీర పరిశ్రమలాగా నకిలీ ప్రత్తి విత్తనములు తయారు చేస్తున్న స్థావరంపై పోలీసులు దాడి మూడు వేర్వేరు కేసుల్లో 14 లక్షల విలువ చేసే 560 కేజీల నకిలీ విత్తనాలు పట్టుకున్నారని, తొమ్మిది మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. కేసు విచారణ కొనసాగుతుందని అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ... ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పకడ్బంది చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ముఖ్యంగా .రైతులు సైతం విత్తనాలు కొనుగోలు సమయంలో అప్రమత్తత పాటించాలని, తక్కువ ధరలకు తెలియని వ్యక్తుల నుండి కొనుగోలు చేసి మోసపోవద్దని అన్నారు. కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి, తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని, ఇటువంటి వారిపై గ్రామాల్లో సైతం నిఘా పెట్టామని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే మండల వ్యవసాయ శాఖ అధికారికి గాని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మార్కెట్ లో నకిలీ విత్తనాల విక్రయం జరుగకుండా టాస్క్ ఫోర్స్ బృందాల నిరంతరం పర్యవేక్షణ వుంటుందని తెలిపారు.